## దుకాణంలో రూ.10.84లక్షలు చోరీ

**చోరీ చేసిన దకాణంలో తనిఖీ చేస్తున్న పోలీసులు**

**దుకాణంలో రూ.10.84లక్షలు చోరీ**

**రేకులు ధ్వంసం చేసి దుకాణంలోకి చొరబడిన వైనం**

**గుర్రంపోడు, అక్టోబ రు 13:** విజయదశమి పర్వదినం, తెల్లారితే ఆదివారం... వరుస సెలవులతో బ్యాంకులో జమ చేయాల్సిన నగదును దుకాణంలో ఉం చటంతో రాత్రివేళ ఓ నిందితుడు చోరీ చేశాడు. శనివారం అర్ధరాత్రి - 2వ పేజీలో


# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12


## జాతీయ రహదారిపై వాహనాల వరద

- యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ
- పల్లె వదిలి.. పట్నం వైపు.. సొంతూళ్ల నుంచి తిరుగు ముఖం
- పంతంగి, కేతేపల్లి వద్ద భారీగా వాహనాల రాకపోకలు
- నల్లగొండ మర్రిగూడ బైపాసలో భారీగా ట్రాఫిక్ జామ్

- మిగతా 2వ పేజీలో

సోమవారం, 14 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



# తెలంగాణ సాధనకు 'అలయ్ బలయ్' స్ఫూర్తి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

### దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మికి అభినందనలు

- సనాతన ధర్మంలో నేను ఉండదు.. మనం ఉంటుంది: వెంకయ్య
- తెలుగు రాష్ట్రాల సీఎంలు కలిసి పనిచేయాలి: దత్తాత్రేయ
- రాజకీయాలంటే అసహ్యించుకునేలా విమర్శలు: కిషన్‌రెడ్డి
- సీఎం సెక్యూరిటీ సిబ్బంది హత్యాయత్నం చేశారు: మాడభూషి శ్రీధర్

**హైదరాబాద్/సిటీ, అక్టోబరు 13:** తెలంగాణ రాష్ట్ర సాధనకు 'అలయ్ బలయ్' స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన ఆలస్యమవుతోందని భావించిన తరుణంలో రాజకీయ జేఏసీ ఆవిర్భవించిందని.. దాని ఏర్పాటుకు స్ఫూర్తి అలయ్ బలయ్ కార్యక్రమమేనని చెప్పారు. ఆ జేఏసీ ఫలితంగా ఆరెస్సెస్ నుంచి ఆర్ఎసయూ వరకు, కమ్యూనిస్టుల నుంచి కాంగ్రెస్ వరకు.. అన్ని వర్గాలు కార్యోన్ముఖులయ్యాయని వివరించారు. తెలంగాణ ప్రజలకు అతిపెద్ద పండగ అయిన దసరా అనగానే పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకు వచ్చినట్లుగానే అలయ్ బలయ్ అనగానే బండారు దత్తాత్రేయ గుర్తుకొస్తారని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. అందుకే ప్రభుత్వం తరఫున, కాంగ్రెస్ తరఫున తాను, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు హాజరయ్యారని రేవంత్ అన్నారు. హరియాణా గవర్నర్ బండారు - మిగతా 2వ పేజీలో

## ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

### పలువురు నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధుల సంతాపం

### నేడు గాంధీ ఆసుపత్రికి భౌతికకాయం అప్పగింత





**హైదరాబాద్:** విద్యావేత్త, మానవ హక్కుల కార్యకర్త, ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) శనివారం కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా గత నెల 19న ఆయన నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. పిత్తాశయం(గాల్‌బ్లాడర్)లో రాళ్లు ఉన్నాయని గుర్తించిన వైద్యనిపుణులు సెప్టెంబరు 26న శస్త్రచికిత్స చేసి.. వాటిని తొలగించారు. ఆసుపత్రిలోనే ఉన్న ఆయన ఆరోగ్యం శనివారం అకస్మాత్తుగా క్షీణించింది. రాత్రి 8.30 గంటలకు మృతి చెందారని వైద్యులు ప్రకటించారు. సాయిబాబా కోరిక మేంకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థకు ఆయన కళ్లను కుటుంబ సభ్యులు - 2వ పేజీలో



## అంబరాన్నంటిన దసరా సంబరాలు

### ఘనంగా శమీ పూజలు... మహిషాసుర సంహార లీలలు

### వేడుకల్లో పాల్గొన్న బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 12:** జిల్లా అంతటా శనివారం విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి. భక్తుల ప్రత్యేక పూజలు, వాహన, శమీ పూజలతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు ఆలయాలను సందర్శించి వేడుకల్లో పాల్గొన్నారు. శమీ పత్రాలను పెద్దలకు అందించి ఆశీస్సులు, స్నేహితులకు, కుటుంబసభ్యులకు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో మహిషాసుర సంహార లీలలను కన్నుల పండువలా నిర్వహించారు.

**మహాశక్తి ఆలయానికి పోటెత్తిన భక్త జనం...**

శమీ, వాహన, అమ్మవార్ల పూజలతో చైతన్యపురి మహాశక్తి ఆలయం జనంతో పోటెత్తింది. శమీ పూజలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదో రోజు విజయదశమి సందర్భంగా చైతన్యపురి మహాశక్తి ఆలయంలో కలెక్టర్ పమేలా సత్పతి దంపతులు, అడిషనల్ కలెక్టర్ దేశాయ్ దంపతులు, పాల్గొని పూజలు నిర్వహించారు.



## కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో సందడిగా...

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ శనివారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులతో కలిసి దసరా వేడుకలు చేసుకున్నారు. కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ, కుమార్తె అలేఖ్యలతో కలిసి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం విదేశాల్లో ఉంటున్న మనవడు, కేటీఆర్ కుమారుడు హిమాన్షుతో కేసీఆర్ మాట్లాడారు. వేడుకల అనంతరం కేటీఆర్.. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. - ములుగు

## మహేందర్‌రెడ్డి చీఫ్ విప్ ఎలా?


- ఆయన మా పార్టీకి చెందిన ఎమ్మెల్సీ
- రేవంత్‌రెడ్డి పాలనలో రాజ్యాంగం ఖూనీ
- ఏ పార్టీవారికి విప్ జారీ చేస్తారు?
- చైర్మన్ బులెటిన్‌తో అనర్హతకు బలం
- గవర్నర్, సీఎస్‌కు లేఖరాస్తాం: హరీశ్
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా?
- దీనికి మీరేం సమాధానం చెబుతారు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కౌంటర్



**హైదరాబాద్, అక్టోబరు 13:** అధికార కాంగ్రెస్ రాజ్యాంగ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పట్నం మహేందర్‌రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇస్తారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఆదివారం శాసనమండలిలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. అనర్హత వేటు వేయాల్సిన కౌన్సిల్ చైర్మన్ స్వయంగా మహేందర్‌రెడ్డి చీఫ్ విప్‌గా ఎంపికైనట్లు బులెటిన్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. మండలి చైర్మన్ వద్ద మహేందర్‌రెడ్డిపై అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందని, ట్రైబ్యునల్ చైర్మన్‌గా దాని మీద నిర్ణయం తీసుకోవాలని, ఇలాంటి సమయంలో అధికారపార్టీ చీఫ్‌విపగా అదే కౌన్సిల్ చైర్మన్ బులిటెన్ ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు. దాన్ని పరిష్కరించకపోగా.. ఇప్పుడు మండలి చీఫ్‌విపగా ఆయన్ను నియమిస్తూ చైర్మన్ ఇచ్చిన బులెటిన్ అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందని, దీన్నికూడా అనర్హత పిటిషన్‌లో సాక్ష్యంగా చేరుస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రాజ్యాంగం ఎలా ఖూనీ జరుగుతుందనే దానికి ఇదొక - మిగతా 2వ పేజీలో

## రానున్నది గ్రీన్ పవర్ యుగం


- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు
- మంత్రులు పొంగులేటి, తుమ్మలతో కలసి బయోమాస్ పవర్ ప్లాంట్ ప్రారంభం



**అశ్వారావుపేట:** ప్రపంచంలో రానున్నది గ్రీన్ పవర్ యుగమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రూ.36.50 కోట్లతో నిర్మించిన 2.5 కేవీ బయోమాస్ పవర్‌ప్లాంట్‌ను మంత్రులు పొంగులేటి - మిగతా 2వ పేజీలో

## ఆ పెద్దన్న ఎవరు?

### కాంగ్రెస్ నాయకులను ఈడీ నుంచి రక్షిస్తున్నది ఎవరో తెలియాలి: కేటీఆర్



**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులను ఈడీ నుంచి కాపాడుతున్న పెద్దన్న ఎవరో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నించారు. ఢిల్లీలో కొట్లాడుతున్నట్టు నాటకం ఆడుతూ, తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ అంట కాగుతున్నాయని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. రాష్ట్రంలో - మిగతా 2వ పేజీలో

## సీఎం సొంతూరిలో దసరా వేడుకలు

**వంగూరు, కొడంగల్:** నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం దసరా వేడుకలు జరుపుకొన్నారు. సీఎం హెూదాలో తొలిసారి గ్రామానికి రావడంతో గ్రామస్థులు భారీ ఏర్పాట్లు చేశారు. హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 2.47 గంటలకు చేరుకున్న ఆయనకు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, మక్తల్ ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి, శ్రీహరి, విద్యుత్తు శాఖ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, గ్రామస్థులు - 2వ పేజీలో



## అన్నారం, సుందిళ్ల నింపొద్దు!

- నింపుతామంటే మీ ఇష్టం... మాకు సంబంధం లేదు
- నిల్వకు నీటిపారుదల శాఖ ప్రతిపాదించడంతో స్పందించిన ఎన్‌డీఎస్ఏ కమిటీ
- ఇటీవల దిల్లీలో మంత్రి ఉత్తమ్, ఈఎన్సీలతో భేటీలో స్పష్టీకరణ

- 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 14 అక్టోబర్, 2024

# మూడు, నాలుగేళ్లలో 300 గనుల మూసివేత: కిషన్‌రెడ్డి



**బండ్లగూడ:** పర్యావరణంతో పాటు ప్రకృతికి విఘాతం కలిగిస్తున్న.. దేశవ్యాప్తంగా ఉన్న 300 బొగ్గు గనులను రానున్న మూడు, నాలుగేళ్లలో మూసివేస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) శిక్షణ సంస్థలో పీఎం సూర్యఘర్ యోజనలో భాగంగా ఏర్పాటు చేసిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం సాంప్రదాయేతర విద్యుత్తు ఉత్పత్తి 2.18 గిగావాట్లుగా ఉందని, 2030 నాటికి 500 గిగావాట్ల లక్ష్యంగా కేంద్రం పనిచేస్తుందన్నారు. పునరుత్పాదక రంగానికి భవిష్యత్తులో రూ.50 వేల కోట్ల కేటాయింపులు ఉంటాయన్నారు. మూసివేసే బొగ్గుగనుల ప్రాంతాల్లో మొక్కలు పెంచేందుకు, రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించామన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలబెట్టారన్నారు. జీఎస్ఐ శిక్షణ సంస్థలో 150 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని, తద్వారా ఏటా సంస్థకు రూ.30 లక్షలు ఆదా అవుతాయని సంస్థ డైరెక్టర్ జనరల్ డా.మాథ్యూ జోసఫ్ తెలిపారు. అంతకుముందు సంస్థ ఆవరణలో కేంద్రమంత్రి మొక్కలు నాటారు. జీఎస్ఐ సంస్థ ఏడీజీ ఎస్.డి.పట్నాజీ, పీఆర్‌వో గంజి మల్లేశ్, కార్పొరేటర్లు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, భాజపా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

దానం చేశారు. నిమ్స్ ఆసుపత్రి నుంచి ఆయన భౌతికకాయా న్ని సోమవారం ఉదయం 9 గంటలకు గన్‌పార్క్‌కు తీసుకుని వెళ్తామని, అనంతరం మౌలాలిలోని శ్రీనివాస హైట్స్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సన్నిహితుల సందర్శనార్థం ఉంచుతామని, సాయంత్రం 4 గంటలకు గాంధీ ఆసుపత్రి అధికారులకు అప్పగిస్తామని సాయిబాబా సోదరుడు రాందేవ్ తెలిపారు. 'జైల్లో అక్రమ నిర్బంధం కారణంగానే సాయిబాబా తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. చికిత్స చేయించాలని జైలు అధికారులను ప్రాధేయపడినా వినలేదు. ఆయనకు పిత్తాశయంలో రాళ్లు, మెదడులో చిన్న కణితి ఏర్పడ్డాయి. ఎడమ చేయి నరాలు దెబ్బతిన్నాయి. జైలు నుంచి విడుదలయ్యాక పిత్తాశయంలో రాళ్ల కారణంగా రెండుసార్లు తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. చికిత్స అందించి.. కోలుకుంటున్న స్థితిలో హఠాత్తుగా మరణించారు' అని సాయిబాబా భార్య వసంత పేర్కొన్నారు.

**సాయిబాబా భార్య వసంత, కుమార్తె మంజీర**

సాయిబాబా మృతికి పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. పౌరహక్కుల సంఘాల ప్రతినిధులు ఆదివారం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఓయూ ప్రొఫెసర్ కాసీం, నిర్బంధ వ్యతిరేక వేదిక కో-కన్వీనర్ రవిచందర్, ప్రజానాట్య కళామండలి నాయకుడు రాజనర్సింహా, చైతన్య మహిళా సంఘం నాయకురాలు జయక్క, ఎస్సీ, ఎస్టీ అడ్వొకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్యార సతీష్, హైకోర్టు మాజీ ఏజీపీ మంచర్ల విష్ణు తదితరులు సంతాపం తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.. సాయిబాబా నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. రాజకీయ కక్షపూరిత చర్యలకు సాయిబాబా బలైపోయారని తెలంగాణ నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ జి.హరగోపాల్, కో-కన్వీనర్లు జి.లక్ష్మణ్, ఎం.రాఘవాచారి, కె.రవిచందర్‌లు పేర్కొన్నారు.

# ఆ పెద్దన్న ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నాయకులపై ఈడీ దాడులు జరుగుతున్నా బీజేపీ నేతలు ఈ అంశంపై మాట్లాడటం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకు లను ఈడీ నుంచి రక్షిస్తున్న పెద్దన్న ఎవరో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంపై ఈడీ జరిపిన దాడుల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దాడిలో రూ.వందల కోట్ల నగదు దొరికిందని మీడియాలో కథనాలు వస్తున్నాయని, 2 వారా లు పూర్తయిన తర్వాత కూడా ఇప్పటిదాకా ఈ సంఘటన తాలూ కు ఒక్క విషయం బయటకి రాలేదని కేటీఆర్ తెలిపారు. కర్ణాటకలో జరిగిన వాల్మీకి కుంభకోణం ద్వారా వచ్చిన రూ.40 కోట్ల అక్రమ ధనాన్ని పార్లమెంటు ఎన్నికల సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ ఉపయోగించిందని స్వయంగా తన ప్రకటనలో ఈడీ వెల్లడించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టులు జరగకపోవడం, దారి మళ్లిన నిధుల తాలూకు అంశంపైనా ప్రాథమిక విచారణ కూడా చేయకపోవడం పట్ల కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు.

# అన్నారం, సుందిళ్ల నింపొద్దు!

**హైదరాబాద్:** "ఇన్వెస్టిగేషన్స్ అన్నీ పూర్తయి.. ఫలితాలను విశ్లేషించి.. తదుపరి చర్యలు తీసుకొనే వరకు కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీటిని నింపవద్దని స్పష్టంగా చెప్తున్నాం. అయినా నింపుతామంటే మీ ఇష్టం. మాకు సంబంధం లేదు" అని నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ స్పష్టం చేసినట్లు తెలిసింది. "గతేడాది జులై 22న ఎన్‌డీఎస్ఏ-నీటిపారుదల శాఖ మధ్య జరిగిన సమావేశం నాటికి, ఇప్పటికి బ్యారేజీలకు సంబంధించిన తదుపరి పరీక్షల్లో ఎలాంటి పురోగతి లేదు. చేసిన పరీక్షల ఫలితాలను విశ్లేషించడం తప్ప మరెలాంటి ప్రక్రియ జరగలేదు. అలాంటప్పుడు నీటిని నింపుతామని ఎలా అంటారు? ఊహాజనితంగా మాట్లాడటం సరైంది కాదు. మీ ఆలోచన కరెక్ట్ కాదు" అని ఓ ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఎన్‌డీఎస్ఏ సూచన మేరకు ఇప్పటివరకు జరిగిన పరీక్షలు, వాటి ఫలితాలు, అన్నారం, సుందిళ్లలో నీటిని నింపాలన్న నీటిపారుదల శాఖ ప్రతిపాదనపై శుక్రవారం దిల్లీలో సమావేశం జరిగింది. ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీ ఛైర్మన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్, నిపుణుల కమిటీలోని ఇతర సభ్యులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు అనిల్‌కుమార్ (జనరల్), నాగేంద్రరావు (ఓఅండ్ఎం), కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి తదితరులు భేటీ అయ్యారు.

**ఫలితాలను డిసెంబరులోగా ఇస్తాం:** ఇన్వెస్టిగేషన్స్ అన్నీ పూర్తయ్యాక విశ్లేషించి ఫలితాలను డిసెంబరులోగా ఇస్తామని నిపుణుల కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నీటిపారుదల శాఖ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. "బ్యారేజీల వైఫల్యాలకు గల కారణాలను తెలియజేసి, ఎలా ముందుకెళ్లాలో కూడా చెబుతాం. బ్యారేజీల మోడల్ స్టడీస్‌తో పాటు ఇతర ఇన్వెస్టిగేషన్స్ చేస్తున్నందున డిజైన్లు, డ్రాయింగ్‌లతో నీటిపారుదల శాఖ సిద్ధంగా ఉండాలి.

# తెలంగాణ సాధనకు అలయ్ బలయ్ స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి రేవంత్ హాజరయ్యారు. అలయ్ బలయ్ నిర్వహణ కమిటీ చైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి అధ్యక్షతన కొనసాగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్, రాజస్థాన్, మేఘాలయ గవర్నర్లు, వివిధ పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఉద్యమం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ పార్టీలు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించు కోగా.. దత్తాత్రేయ అలయ్ బలయ్‌తోనే జెండాలకు, అజెండాలకు అతీతంగా రాజకీయ జేఏసీ ఏర్పడిందని చెప్పారు. దత్తాత్రేయ వారసురాలిగా అలయ్ బలయ్‌ని నిర్వహిస్తున్న విజయలక్ష్మిని రేవంత్ అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. మన సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి ఎంతో ఉన్నతమైందని కొనియాడారు. సమాజంలో సమైక్యతా వారధుల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా గుర్తించి, ఆ దిశగా కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపుని చ్చారు. పండగలకు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ప్రాముఖ్యత కూడా ఉందన్నారు. సనాతన ధర్మంలో నేను, నాది అన్నది లేదని.. మనది, మనందరిది అని ఉంటుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు కలిసి మెలిసి పనిచేయాలని, రెండు రాష్ట్రాలను దేశంలో నంబర్ వన్‌గా నిలపాలని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆకాక్షించారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ముఖ్యమంత్రి కావడం గొప్ప విషయం అని ప్రశంసించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అలయ్ బలయ్ గొప్ప కార్యక్రమం అన్నారు. ఎన్నికల సమ యంలో పార్టీలు విమర్శలు చేసుకోవచ్చు కానీ, ఎన్నికల తర్వాత పేదల సంక్షేమం, అభివృద్ధిపైనే దృష్టిపెట్టాలని చెప్పారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో అది లోపించిందని, నోటితో చెప్పలేని విధంగా పార్టీలు విమర్శలు చేసుకుంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. దత్తాత్రేయ పేరు వినగానే హెూళీ, అలయ్ బలయ్ గుర్తుకొస్తాయని.. దత్తాత్రేయ హెూళీ ఆడితే 3 నెలలపాటు రంగు పోదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

**సీఎం వచ్చిన సందర్భంలో తోపులాట**

సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన సమయంలో తోపులాట జరిగింది. సీఎంను వేదిక వద్దకు తీసుకెళ్లేందుకు సెక్యూరిటీ సిబ్బంది ప్రత్యేకంగా రోప్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సీఎంను కలిసేందుకు అభిమానులు ముందుకు రావడంతో పోలీసులు, వెంట ఉన్న సెక్యూరిటీ సిబ్బంది అడ్డు వచ్చిన వారిని తోసేశారు. కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్‌ను గొంతు పట్టేసి నెట్టేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిని బూటు కాళ్లతో తొక్కడంతో గాయమైంది. సెక్యూరిటీ సిబ్బంది వల్ల తీవ్రంగా ఇబ్బంది పడ్డ శ్రీధర్, యాదగిరి.. 'సెక్యూరిటీ అంటే చంపడమా?' అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గొంతును నొక్కేశారని శ్రీధర్ వాపోతే, తన కాలును తొక్కేశారని, మందులు వాడాల్సిన పరిస్థితి ఎదురైందని యాదగిరి వెల్లడించారు. బండారు దత్తాత్రేయ స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించడం వల్ల తాము ఈ కార్యక్రమానికి వెళ్లామని, ఇది సీఎం సెక్యూరిటీ సిబ్బంది చేసిన హత్యాప్రయత్నమేనని ఆరోపించారు. 'సీఎం చుట్టూ ఉన్నవారు చంపేయడానికి సిద్ధమై ఉంటే, మా గతి ఏమిటి? ఉరి తీసినట్లయింది. ఒక దశలో చనిపోతాననే భయం వేసింది' అని శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు. మమ్మల్ని పక్కకు వెళ్లమని చెప్పి, వారు ముఖ్యమంత్రికి కాపలాగా ఉండొచ్చని, ఆ ఇంగితం లేకపోతే వారు రక్షకులా, రజాకార్లా, కిరాయి గూండాలా? అని దుయ్యబట్టారు. 'నా ప్రాణం పోతే ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకుంటారా? ఒకవేళ చస్తే మీరు ఏం చేస్తారు? సంతాపం తెలియజేస్తారా? నా కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇస్తే చాలా?' అని మండిపడ్డారు. 'ముఖ్యమంత్రి గారూ మీరు వేదికపైకి వచ్చేముందు జనాన్ని చంపేయకండి' అని విన్నవించారు. దత్తాత్రేయకు సైతం పలు సూచనలు చేశారు. 'అలయ్ బలయ్ పేరుతో అందరినీ ఇబ్బంది పెట్టే బదులు తిండిలేని వారికి అన్నదానం చేయండి. ఇంకేం వద్దు. చిన్న తప్పుగా తీసి పడేయకండి' అని సూచించారు.

**నోరూరించిన వంటలు**

కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వంటలు అతిథులకు నోరూరించాయి. ప్రత్యేకంగా వంటకాలతో పాటు ఉత్తరాది వంటకాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమా నికి వచ్చిన ముఖ్యఅతిథులకు విజయలక్ష్మి స్వయంగా వడ్డించారు.



# సీఎం సొంతూరిలో దసరా వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికారు. మహిళలు, యువకులు బతుకమ్మలు, కోలాటాలతో ఊరేగింపు చేపట్టారు. సీఎం దారి పొడవునా అందరినీ పలకరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.3 కోట్ల సొంత నిధులతో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. నవంబరు 20లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరవుతానని నిర్వాహకులకు చెప్పారు. అనంతరం జమ్మి చెట్టు వద్ద మనవడితో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు**

కొండారెడ్డిపల్లిలో సీఎం తన తండ్రి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం రూ.72 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ముందుగా ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పశు వైద్యశాల, బీసీ సముదాయ భవనం, అమరజవాన్ యాదయ్య స్మారకార్థం నిర్మించిన గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామంలో రూ.18 కోట్లతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు, రూ.64 లక్షలతో ప్రయాణ ప్రాంగణం, రూ.15 కోట్లతో నాలుగు వరుసల రోడ్డు, మధ్యలో విద్యుద్దీపాలంకరణ, రూ.32 లక్షలతో చిన్నపిల్లల పార్కు, రూ.20 కోట్లతో ఎల్లికల్, జంగారెడ్డిపల్లి మీదుగా కొండారెడ్డిపల్లి, తుమ్మలపల్లి, వంగూరు, సర్వారెడ్డిపల్లి హైవే రోడ్డు వరకు రెండు వరుసల రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, సీఎం సోదరుడు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎనుముల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రాక నేపథ్యంలో గ్రామంలో 30 మంది సీఐలు, 40 మంది ఎస్సైలతోపాటు 750 మంది ప్రత్యేక బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**కొడంగల్‌లో కార్యకర్తలను కలిసి..**

దసరా మరుసటిరోజు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను కలిసి మాట్లాడటం సీఎం రేవంత్‌రెడ్డి సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రే కొడంగల్ పట్టణంలోని తన ఇంటికి చేరుకున్న ఆయన ఆదివారం ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు కార్యకర్తలు, అధికారులు, తన అభిమానులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొడంగల్ నుంచి హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్‌రెడ్డి చీఫ్ విప్ ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

ఉదాహరణ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని కాంగ్రెసలో చేర్చుకొని చీఫ్ విప్ పదవి ఇవ్వడంపట్ల అభ్యంతరం వ్యక్తంచేశారు. బిల్‌పాస్ చేయించడం, ప్రభుత్వ బిజినెస్ జరిగేలా చూడాల్సిన బాధ్యత చీఫ్ విప్‌దని, అలాంటప్పుడు ఆయన ఎవరికి విప్ జారీచేస్తారు? అధికార పార్టీ సభ్యులకా? ప్రతిపక్ష పార్టీ సభ్యులకా? అని నిలదీశారు. పట్నం మహేందర్‌రెడ్డి ఏ పార్టీకి చెందిన వ్యక్తి అనేది కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పీఏసీ చైర్మన్ పదవి విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని విమర్శించారు. మహేందర్‌రెడ్డిని చీఫ్ విప్‌గా నియమించడంపై రాష్ట్ర గవర్నర్‌కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డీవోపీటీకి కూడా ఫిర్యాదు చేస్తూ లేఖ రాస్తామని వెల్లడించారు.

**గవర్నర్, సీఎసకు, పీఓటీకి లేఖ రాస్తాం**

పాతతేదితో.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని చీఫ్‌విపగా నియమిం చినట్లు తాజాగా బులెటిన్ విడుదల చేసి.. అందరినీ తప్పు దోవ పట్టిస్తున్నారని.. హరీశ్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి మార్చి15న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పట్నం మహేందర్‌రెడ్డిని చీఫ్ విప్‌గా నియమించారు. అలాంటప్పుడు.. 2024 ఆగస్టు13న జారీ చేసిన జీవోఆర్‌టీ నంబరు 1075 ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన్ను ఎమ్మెల్సీగానే పరిగణించారు. చీఫ్‌విపగా గుర్తించలేదని తెలిపారు. అదేవిధంగా 2024 సెప్టెంబరు 17న జీవోఆర్‌టీ నంబరు 1213 ద్వారా మహేందర్‌రెడ్డిని ప్రజాపా లన దినోత్సవంలోనూ కేవలం ఎమ్మెల్సీగా మాత్రమే పేర్కొన్నా రని,. చీఫ్ విప్‌గా జీవోలో ఎందుకు సూచించలేదని ప్రశ్నించారు.

**హరీశ్‌రావు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారు: దుద్దిళ్ల**

ప్రతిపక్ష స్థానంలో ఉన్న మాజీమంత్రి హరీశ్ రావుకు ప్రతిదాన్ని రాజకీయం చేయడం అలవాటుగా మారిందని రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి చీఫ్‌విప్ పదవి ఇవ్వడంపై హరీశ్ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం ఆయన స్పందించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అన్ని వ్యవస్థలను ఆయన రాజకీయాల్లోకి లాగుతున్నా రన్నారని విమర్శించారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నపుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎసలో ఎలా చేర్చుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో.. హరీశ్ రావుకు రాజ్యాంగం గుర్తుకు రాలేదా? పీఏసీ చైర్మన్ పదవిని సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షానికే ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశం కోర్టుపరిధిలో ఉందని.. న్యాయస్థానాది తుది నిర్ణయమన్నారు.

# దుకాణంలో రూ.10.84లక్షలు చోరీ

దాటిన తర్వా త గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆదిత్య వైన్సలో ఈ సంఘటన జరిగింది. వైన్స దుకాణంలోని గల్లాపెట్టెలో ఉంచిన రూ.10.84 లక్షల నగదు అపహరణకు గురైంది. ఎస్ఐ నారాయణరెడ్డి తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నా యి. గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆదిత్య వైన్స నిర్వాహకులు రాత్రి 8 గంటల సమయంలో దుకాణాన్ని మూసివేశారు. మద్యం విక్రయించగా వచ్చిన నగదును దుకాణంలోని గల్లాపెట్టెలోనే ఉంచివెళ్లారు. ఆదివారం ఉదయం 10గంటలకు దుకాణాన్ని తెరిచిన నిర్వాహకులకు పైన రేకులు తొలగించి ఉండటం, గల్లాపెట్టెలో ఉంచిన రూ.10.84 లక్షల నగదు ను చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. సీసీ కెమెరాలో నమోదైన ఫుటేజీని గమనించగా, అర్ధరాత్రి 1.22 గంటల సమయంలో గుర్తు తెలియని నిందితులు దుకాణంపైన ఉన్న రేకులను ధ్వంసం చేసి అందులోకి ప్రవేశించినట్లు గుర్తించారు.

# రానున్నది గ్రీన్ పవర్ యుగం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు, వంట చెరుకును మం డించకుండా జలవిద్యుత్, పవన విద్యుత్‌తోపాటు గ్రీన్ పవర్ యుగం రాబోతోందని చెప్పారు. కాలుష్యం లేకుండా ప్రకృతి లోని వనరుల సహకారంతో విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఇందుకోసం రాష్ట్రంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టుల కింద సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తామని భట్టి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు పరిధిలోని రైతులకు సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని, రాబోయే ఆరేళ్లలో 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యం లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు ప్రాధాన్యం కల్పిస్తూ రూ.73 వేల కోట్లను వ్యవసాయ రంగానికి కేటాయించామని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో పామాయిల్ ఫ్యాక్టరీని అమ్మేందుకు కుట్ర జరిగిందని, ఆ చర్యలను తిప్పి కొట్టి రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరించామని తెలిపారు. పామాయిల్ గెలల ధర పెంచేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, టన్నుకు రూ.20 వేలకు పైగా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రత్యేక చొరవతో దేశంలోనే ఆయిల్‌పామ్ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతమైన అశ్వారావుపేట పామాయిల్ తోటలతో పచ్చగా మారడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలోని రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై వాహనాల వరద

**నల్లగొండ, చౌటుప్పల్ టౌన్, చౌటుప్పల్ రూరల్, కేతేపల్లి, బీబీనగర్, అక్టోబరు 13:** వరుస సెలవులతో దసరా పండుగకు ఏపీ రాష్ట్రంతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి హైదరాబాద్‌కు తిరిగి పయనమైన వాహనాలతో ఆదివారం 65వ నెంబర్ జాతీయ రహదారి రద్దీగా మారింది. పల్లె నుంచి ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలు పెరిగాయి. సాయంత్రానికి వాహనాల రద్దీ పెరగడంతో వాహనాలు బారులు తీరాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో, నల్లగొండ జిల్లా కేతేపల్లి టోల్‌గేట్ వద్ద వాహనాలు ఆగి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఏపీ రాష్ట్రానికికి వెళ్లిన ప్రజలు మధ్యాహ్నం నుంచి తమ వాహనాలతో తిరుగు ప్రయాణం కావడంతో జాతీయ రహదారిపై రద్దీ పెరిగింది. సొంత వాహనాలతో పాటు పెద్దసంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సైతం ప్రయాణికులతో హైదరాబాద్ వైపు వెళుతుండడంతో హైవే దాటడడం కష్టంగా మారింది. చౌటుప్పల్‌లో ఏసీపీ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో హైవేపై 24గంటల పెట్రోలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



సికింద్రాబాద్, అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్క మహిళ బెస్ట్ క్యాన్సర్ గురించి తెలుసుకోవడం అవగాహన పెంపొందించుకోవడం చాలా ముఖ్యమనీ డాక్టర్ స్రవంతి గాధిరాజు చెప్పారు. లాలాపేట్ లోని లోగోస్ గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో, న్యూ బర్గ్ దయాగ్నోసిస్ సౌజన్యంతో బ్రెస్ట్ క్యాన్సర్ పై లాలపేట్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి గాధిరాజు హాజరై ఆడవారికి బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది ఆడవారిలో సాధారణంగా కనిపించే క్యాన్సర్ కానీ దీన్ని మొదట్లో గుర్తిస్తే చికిత్సకు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ప్రతి ఆడవారు నెలకోసారి స్వీయ పరీక్ష చేసుకోవడం ద్వారా అలాగే 40 ఏళ్లు వచ్చిన తరువాత రెగ్యులర్‌గా మెమోగ్రామ్ పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం, మరియు శారీరక వ్యాయామం చేయడం ద్వారా మనం బ్రెస్ట్ కాన్సర్ ప్రమాదాన్ని కొంతమేరకు తగ్గించచ్చని తెలిపారు. కార్యక్రమంలో డా. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు 1000 కోట్లు ఇవ్వాలి: కుందారం గణేష్ చారి.

### ఎమ్మెల్సీ మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపిన కుందారం

సికింద్రాబాద్, అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల నుండిన ప్రతి విశ్వబ్రాహ్మణునికి ?5,000 పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో ఎమ్మెల్సీలు చైర్మన్ డైరెక్టర్లుగా అవకాశం కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కుందారం గణేష్ చారి ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో 10 ఎకరాల భూమిని విశ్వబ్రాహ్మణులకు కేటాయించి ఐక్య పర్నిచర్ లాంటి సంస్థలను విశ్వబ్రాహ్మణుల చేత నెలకొల్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కర్రకోత మిషన్లకు లైసెన్ విధానాన్ని మినాయించాలని కోరారు. హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటాచారి, ఏసీపి కిరణ్ కుమార్, లాల్ కోట వెంకటాచారి, వేములవాడ మదన్, సుంకోజు కృష్ణమాచారి, తాటికొండ శ్రీరాములు,కమ్మరి మహేష్, రాముడు నరసింహాచారి, గన్నోజు విఠలాచారి, బానూరు కృష్ణమాచారి, వల్లబోజు నరసింహాచారి, పాపయ్య చారి, శ్యాం కుర్మా, బాలసాని బాలరాజ్ గౌడ్ తదితరులు ఎమ్మెల్సీ మధుసూదనాచారికి విషెస్ తెలిపిన వారిలో ఉన్నారు.



## పటాన్చెరు పట్టణంలో దసరా ఉత్సవాలలో పాల్గొన్న యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలో అంగరంగ వైభవంగా నిర్వహించినటువంటి ధ్వజ పతాక ఆవిష్కరణ, శమి పూజ మరియు మహంకాళి సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి రావణ దహన కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో, పటాన్చెరు గ్రామ పెద్దలు మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొని ప్రతి ఒక్కరితో మమేకమై దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. పటాన్చెరు గ్రామం ఈరోజు పట్టణమైనప్పటికీ గ్రామ పెద్దలు అందరూ ఒక్కటై అభిలంబిస్తున్న పాత పద్ధతిని తమకు స్ఫూర్తిని కలిగిస్తుందని, తాము కూడా అందరితో మమేకమై గ్రామ పద్ధతిని కాపాడుతామని, గ్రామంలో పెద్దల సూచనలతో గ్రామ అభివృద్ధికి పాటుపడతామని పృథ్వీరాజ్ అన్నారు.



## ముత్తంగిలో ఘనంగా రావణ దహనం

**ఆకట్టుకున్న క్రాకర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఆట పాటలతో హెూరెత్తిన ముత్తంగి క్రీడా ప్రాంగణం**

**చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీక**

**- పటాన్ చెరువు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: దసరా పండుగను పురస్కరించుకుని టీం గడీల ఆధ్వర్యంలో ముత్తంగి క్రీడా ప్రాంగణంలో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ రావణ దహన కార్యక్రమానికి పటాన్ చెరువు మాజీ జెడ్పీటీసీ, బీ.ఆర్.యస్ నెంత గడీల శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రావణ దహనం చేశారు. ముత్తంగిలో ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు కేరింతలు కొడుతూ, ఆడ పడుచులు బతుకమ్మ ఆడుతు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రావణ దహనం తోపాటు క్రాకర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, కార్మికులు, టీం గడీల, యస్.ఆర్.కె యువసేన సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి.. దుర్గామాత అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి..

**చిట్కుల్లో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న నీలం మధు...**

**ఘనంగా శావా ఉరిగేంపు,జమ్మి చెట్టుకు పూజలు..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం దసరా వేడుకలను పురస్కరించుకొని తన స్వగ్రామం పటాన్చెరు మండలంలోని చిట్కుల్లో జరిగిన దసరా ఉత్సవాల్లో ఆయన గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా వేణుగోపాల స్వామి మందిరం నుంచి శావా తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం అందరితో అలయ్ బలాయ్ చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులు దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజించి 10వ రోజు విజయానికి సంకేతంగా దసరా పండుగ జరుపుకుంటారన్నారు. ఆ జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దసరా పండుగ రోజు తీసుకునే అలాయి బలాయి ద్వారా పేద ధనిక తారతమ్యం లేకుండా అందరి మధ్య స్నేహపూర్వక వాతావరణం అలవడుతుందన్నారు. దసరా ఉత్సవాలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పాశమైలారం గ్రామంలో ఘనంగా రావణ దహనం కార్యక్రమం నిర్వహించిన పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:: పటాన్చెరు మండల పాశమైలారం గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ సరిత సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో దేవి శరణ్య నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా పండుగ పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రావణ దహన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం సినీ కళాకారులతో వివిధ సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలతో ప్రజలను అలరింపచే అనంతరం రావణ దహన కార్యక్రమం నిర్వహించిన పాశమైలారం గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ సరిత సుధాకర్ గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ పటాన్చెరు మండల ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు మిత్రులకు మరియు గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు దుర్గామాత అమ్మవారి ఆశీర్వాదంతొ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



భువనగిరిలో జరిగిన దసరా వేడుకలలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరుల దృశ్యం. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



దసరా వేడుకల సందర్భంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరుల దృశ్యం.
- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

రాజేంద్రనగర్ 13 అక్టోబర్ (వాయిస్ టుడే): దసరా పండగ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని కలిసి (అలై -బలై) అలింగానం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ రెడ్డి .. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ మాది 20 సంవత్సరాల స్నేహ అన్న దమ్ముల అనుబంధం అని ప్రతి ఏటా దసరాకు కలుస్కోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది అని వారి స్నేహ బంధంపై ఒకరికి శు భాకాంక్షలు తెలుకున్నారు.. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ MPP తలారీ మల్లేష్ ,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , బషీర్ , మాల్యాద్రి నాయుడు, ఏర్పుల కుమార్, లక్ష్మి శ్రీ ఘంఘాదర్, శ్రవణ్, ఆరిఫ్, శివగంగా తదితరులు పాల్గొన్నారు.



## అలాయ్- బాలాయ్

హైదరాబాద్ అక్టోబర్ 13( వాయిస్ టుడే) : హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన అలాయ్ బలాయి కార్యక్రమంలో పాల్గొని దత్తాత్రేయకి దసరా శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగేల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, కొండా శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని దత్తాత్రేయ గారికి శుభాకాంక్షలు తెలిపారు.



## అంబర్పేట్ డివిజన్ రఘునాథ్ నగర్‌లో యంగ్ మెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి నవరాత్రులు

అంబర్‌పేట, అక్టోబర్ 13( వాయిస్ టూ డే): అంబర్పేట్ డివిజన్ రఘునాథ్ నగర్ లో యంగ్ మెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులని అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొమ్మిదో రోజున నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ బీసీ విద్యార్థి విభాగం నాయకులు అంబర్పేట్ కంటెస్టెడ్ కార్పోరేటర్ రాజశేఖర్ గంగపుత్ర పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. యంగ్ మెన్స్ యూత్ అసోసియేషన్ వారు తొమ్మిది రోజులు పూజలో ఉంచిన కలశాన్ని రాజశేఖర్ కి అంద చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అమ్మవారి దేవి నవరాత్రులను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్న రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారు చల్లని దీవెనలు ఇవ్వాలని మనసారా అమ్మవారిని వేడుకున్నానని , అలాగే ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజు,ఉదయ్ కిరణ్, క్రాంతి, నాని, శివ, మను తదితరులు పాల్గొన్నారు.



## దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: దసరా పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని మైత్రి స్టేడియంలో శనివారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద నిర్వహించిన ద్వజారోహన కార్యక్రమంలో పాల్గొని, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన శ మీ పూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా పి.డి.ఎస్.యూ 50 వంసతాల మేఘ గర్జన జెండా ఆవిష్కరణ




సికింద్రాబాద్, అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో పి.డి.ఎస్.యూ జాతీయ ఆర్గనైజింగ్ కమిటి అధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిచారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ ఆర్గనైజింగ్ కమిటి సభ్యుడు యు గనిరాజు బిగిపిడికిలి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభమై రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలలా విస్తరించిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి 50 ఏళ్లు నిండాయనీ, ఉస్మానియా ధృవతారలు జార్జిరెడ్డి, జంపాల చంద్ర శేఖర్ ప్రసాద్ రక్తతర్పణతో నిర్మాణమై, అనేక మంది అమరుల త్యాగాల తోవలో పీడీఎస్ యూ స్వర్ణోత్సవ సంబురాలు చేసుకుంటోందనీ, రెండు తెలుగు రాష్ట్రాల్లోని లక్షలాది మంది తమ విద్యార్థి జీవితంలో ఏదో ఒకరోజున పీడీఎస్ యూతో కలిసినడిచారనీ అన్నారు. 'లక్ష్య రహిత, గమ్య రహిత చదువు లోద్దనీ నిస్సారపు, నిర్జీవపు బతుకు లొద్దనీ.. పద పద నేస్తాం..! పోదాం పద శాస్త్రీయ విద్యా సాధన కోసం, సమ సమాజ స్థాపన కోసం' అంటూ కదం తొక్కారు. విద్యార్థుల సమస్యలపై ఉద్యమించే క్రమంలో లాఠీ దెబ్బలు తినడమే గాక జైలు గోడలను ముద్దాడారనీ, అలా పని చేసినవారు పూర్తి కాలం కార్యకర్తలుగా విప్లవోద్యమంలోకి వెళ్లగా వేలాది మంది న్యాయవాదులుగా, డాక్టర్లుగా, టీచర్లుగా, జర్నలిస్టులుగా, రాజకీయ నాయకులుగా ఇతర రంగాల్లో ఉన్నత స్థితిలో రాణిస్తున్నారన్నారు. 'జీనాహైతో మర్ నా సీకో, కదం కదం పర్ లడ్ నా సీఖో" అంటూ జార్జి రెడ్డి ఇచ్చిన సమర నినాదం ఈ రోజు దేశంలో జరుగుతున్న అనేక ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తూనే ఉందన్నారు. భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం.

మెరిసిన నక్సల్బరీ వసంత మేఘ గర్జన సిక్కోలు కొండలు, గోదావరి లోయ అడవులు, తెలంగాణ మాగాణాల మీదుగా పయనించి ఉస్మానియా క్యాంపస్ లో ప్రతిధ్వనించిందనీ అప్పటికే మతోన్మాద రొంపి, కులాధిత్యపు కంపుతో ఉస్మానియా యూనివర్సిటీ వాతావరణం కలుషితమై, గ్రామాల నుంచి వచ్చి చదువుకుంటున్న మొదటితరం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యా ర్థులపైన అగ్రకులాధిపత్యం, మతోన్మాదం కలగలిసిన విద్యార్థి సంఘ నాయకుల దాడులు పెరిగాయన్నారు. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలోని ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ లో పీజీ చేసేందుకు అడుగుపెట్టాడనీ న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన జార్జి పీడీఎస్ ను స్థాపించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్న వారిని ఎదిరించి సామాన్య విద్యార్థులకు అండగా నిలిచాడన్నారు. క్యాంపస్ పై పట్టు కోల్పోవడంతో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ మతోన్మాద మూకల వెన్నులో వణుకు పుట్టిందనీ జార్జిరెడ్డి బతికుంటే తమ ఆటలు సాగవని అనేకసార్లు హత్యా ప్రయత్నం చేసి చివరికి లంపెయిన్ గుండాలతో చేతులు కలిపి 1972 ఏప్రిల్ 14న దాడి చేయగా జార్జి రెడ్డి వీరోచితంగా పోరాడి ఎదిరించి అమరుడయ్యాడన్నారు. ఆయన వార సత్వాన్ని, బిగిపిడికిలి జెండాను అందుకున్న ఉస్మానియా ఇంజనీరింగ్ విద్యారి జంపాల చంద్రశే ఖర్ ప్రసాద్ (జేసీఎస్) 1974 అక్టోబర్ 12, 13 తేదీల్లో హైదరాబాద్ సరోజిని దేవి హాల్ లో పీడీఎస్ యూ మొదటి మహాసభ నిర్వహించారన్నారు. ఆ తర్వాత ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో పోలీస్ ఎన్ కౌంటర్ లో అమరడయ్యాడనీ, పల్లెలే మా పాఠశాలలు- ప్రజలే మా గురువులు అనే నినాదంతో వేసవి సెలవుల్లో 'విద్యార్థులారా..! గ్రామాలకు తరలండి' అని పీడీఎస్ యూ పిలుపునందుకొని వేలాది మంది విద్యా ర్థులకు గ్రామాలు, పల్లెలు, ఆదివాసీ గిరిజన గూడెలకు తరలివెళ్లారన్నారు. అలా వెళ్లిన విద్యార్థులే తర్వాతి రోజుల్లో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. పీడీఎస్ యూ ప్రారంభమై నప్పటి నుంచి ఇప్పటి వరకు నిత్య నిర్బంధాలకు గురై ఎంతోమంది అమరులయ్యారని, నెత్తురోడుతున్న గాయాల నుంచి ఈ ఉద్యమ యవ్వనం కొత్త జవసత్వాలను కూడదీసుకున్నదనీ, చిదిమివేయాలనుకున్న పాలకవర్గాలు వెనకంజ వేయక తప్పలేదన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా పాలకులు నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమై డబ్బు కట్టలతో విద్యను కొనుక్కునే స్థాయికి దిగజార్చారనీ. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడం లేదనీ పాలకులు విద్యారంగ బాధ్యతలనుంచి పూర్తిగా తప్పుకుని పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు అప్పగించారన్నారు. దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీలన్ని డిగ్రీ పట్టాలిచ్చే నిరుద్యోగ కారా?నాలుగా మారిపోయాయనీ, ప్రైవేట్ యూనివర్శి టీలు మల్టీ నేషనల్ కంపెనీల అవసరాలను తీర్చే స్కిల్ లేబర్ ను ఉత్పత్తి చేస్తున్నాయనీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీలను కూడా రెడ్ కార్పెట్ పరిచి, దేశీయ యూనివర్సిటీలకు గ్రాంట్స్ ఇవ్వకుండ నిర్వీర్యం చేస్తోంది. మరోవైపు విద్యారం గంలో జ్యోతిష్యం, బాణమతిలాంటి సిలబస్ ను పాఠ్యాంశాల్లోకి జొప్పిస్తూ అశాస్త్రీయ భావజాలాన్ని ప్రచారం చేస్తోందన్నారు. మరోవైపు అశ్లీల చిత్రాలు, బూతు సాహిత్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్ ను అరికట్టడంలో విఫలమవుతోందనీ, సోషల్ మీడియా యుగంలో నిజమేదో, అబద్ధమేదో తెలియకుండా పోతుందన్నారు. సమాజం గురించి చైతన్య వంతంగా ఆలోచించాల్సిన విద్యార్థులు ఇన్స్టా. ఫేస్ బుక్, యూట్యూబ్ రీల్స్ చేయడానికి, చూడడానికే పరి మితమవుతూ సామాజిక బాధ్యతను మరుస్తున్నారనీ విద్యార్థులు ప్రశ్నించేతత్వంతో లౌకిక, ప్రజాస్వామిక, విద్యార్థి హక్కులకై దృఢంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రమాదరకంగా మారుతున్న పొలిటి కల్ మాఫియా, ఫాసిజం రూపంలో ముంచుకొస్తున్న మతోన్మాదాన్ని ప్రతిఘటించాలన్నారు. పీడీఎస్ యూ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెత్తురోడుతున్న గాయాల నుంచి అనేక పాఠాలు నేర్చుకుంటూ, గత ఉద్యమాల స్ఫూర్తితో ముందుకెళ్తూ భవిష్యత్ పోరా టాలకు దిశానిర్దేశం చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, మాజీ రాష్ట్ర నాయకులు రమణ, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి విజయ్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అభిలాష్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, ఆంధ్రప్రదేశ్ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండి రఫీ, కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ సతీష్, సహాయ కార్యదర్శి మిశ్రిన్ సూల్తానా, ఉపాధ్యక్షుడు కె భాను ప్రసాద్, సహాయ కార్యదర్శి వి సిద్దు, కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు గణేష్, ధరణి, సుమన్, జె గణేష్, సైదులు, రంజిత్, మహేష్, శ్రీను, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ సికిందర్

జూబ్లీహిల్స్ అక్టోబర్ 13 (వాయిస్ టుడే )ఆటో డ్రైవర్ నిజాయితీ ఆదివారం మధ్యాహ్నం ఒకటిన్నర ఆ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన చీమకుర్తి యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి దంపతులు ఎస్సార్ నగర్ ప్రాంతంలో ఆటో ఎక్కి మోతీనగర్లో దిగి వారి లగేజీలో ఒక బ్యాగు ఆటోలోనే మర్చిపోయారు ఆటో వెనుక భాగములో బ్యాగు పెట్టడం వల్ల ఆటో డ్రైవర్ కూడా రెండు గంటల దాకా చూసుకోలేదు తరువాత ఆ బ్యాగుని గమనించిన ఆ ఆటో డ్రైవర్ సికిందర్ సిపిఎం పార్టీ బోరబండ పార్టీ కార్యకర్త వెంటనే అతను సిపిఎం నాయకులు టి సాయి శేషగిరిరావుకి ఈ విషయం తెలియజేసి ఇద్దరూ కలిసి మధురానగర్ పోలీస్ స్టేషన్ లో సిఐ శ్రీనివాస వర్మ సమక్షంలో బ్యాగు పోగొట్టుకున్న వారిని పిలిపించి వారికి అందజేయడం జరిగింది..ఆ బ్యాగులో 20వేల రూపాయల డబ్బులు 20 వేల రూపాయల ఖరీదు చేసే సెల్ఫోను ఇంకా విలువైన వస్తువులు ఉన్నాయి. మధురానగర్ సీఐ శ్రీనివాస్ వర్మ నిజాయితీగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ని అభినందించడం జరిగింది సంధ్యారాణి దంపతులు ఆటో డ్రైవర్కి రెండు వేల రూపాయలు బహుమతిగా అందజేశారు.



## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 12 (వాయిస్ టుడే) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గురునాథరెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపతిగళ్ళ మహిపాల్, కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందించారు. విజయదశమి రోజున ఎమ్మెల్యే పుట్టినరోజు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు ఎమ్మెల్యే పై నిండుగా ఉండాలని, అలాగే నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలని కోరారు.



## చేడుపై మంచి గెలుపే విజయ దశమి


### టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి : అక్టోబర్ 13(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ ఆహ్వానం మేరకు శ్రీ భూలక్ష్మి అమ్మవారి ఆలయం దగ్గర నిర్వహించిన రావణా దహనం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ప్రముఖ సీని నటులు సుమన్ కుటుంబం సమేతంగా హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ లో పులి శ్రీకాంత్ పటేల్ పులి శివ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణ దహనం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ లోక కంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహారించినదుకు దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతికగా విజయదశమి దసరా పండుగను ఘనంగా జరుపుకుంటుమన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ చంద్ర శేఖర్, శ్రీనివాస్ శాస్త్రి, గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింద పుష్పారెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, శేఖర్ గజానంద్, అరుణ్ గౌడ్, బాల, నరేష్, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రామ్ లీలా కార్యక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్పల్లి, అక్టోబర్ 13(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం పరూ కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ వద్ద జరిగిన రామ్ లీలా కార్యక్రమమునకు బిజెపి నాయకులు ప్రీతం రెడ్డి, సాయినాథ్ రెడ్డి మరియు రామ్ లీలా కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ దసరా పండుగ సందర్భంగా జరిగిన సాంస్కృతిక, రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించే విజయాని సాధించిన శుభ సందర్భంగా ఈ విజయదశమి జరుపుకుంటామని, ఆ దుర్గా భవాని మాత ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలు, కాలనీ వాసులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, అడబాల షణ్ముఖ, అంజి, పసుపులేటి ప్రసాద్, గడ్డం వీర, మోహన్, సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 27వ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి వార్షికోత్సవములో పాల్గొన్న కోడిచర్ల అశోక్ మిత్ర బృందం

కూకట్పల్లి, అక్టోబర్ 13(వాయిస్ టుడే) శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ లోని జనతా నగర్ చిత్తరమ్మ ఆలయ ప్రాంగణంలో గాజుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేశారు.దేవి నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా కోడిచర్ల అశోక్ కుమార్ వారి మిత్ర బృందం అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించారు.మండప నిర్వాహకులు గాజుల మహేష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రులు అమ్మవారి పూజలు జరిగి సోమవారం మండపం నుండి మొదలయి ఏడుపాయల వన దుర్గమ్మ సన్నిధి పాయలలో అమ్మవారి ఆశీస్సులతో నిమ్మజ్జన కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అశోక్ కుమార్ తోపాటు రమణ, కాట్ రాజ్ శ్రీనివాస్, భాస్కర్, చారి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వ శ్రీ శ్రీ దేవి శరన్నావరాత్రి మహెూత్సవములు

కూకట్పల్లి, అక్టోబర్ 13(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని గూడ్సరోడ్లో 25వ శ్రీ శ్రీ దేవి శరన్నావరాత్రి మహెూత్సవము వేడుకలులో భాగంగా డా బిఆర్ అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ జై మాత చైర్మన్ పాతపల్లి శివ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాత మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండప నిర్వాహకులు శివ శంకర్ మరియూ సాయి మాట్లాడుతూ మేము గత 25 సంవత్సరాల నుండి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని మొదటి సంవత్సరం నుండి మొదలుకొని ఇప్పటి వరకు డెబ్బై మంది యువకులు అమ్మవారి దీక్షలు తీసుకుంటారని తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండకు శుభాకాంక్షలు



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన సిరికొండ మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ప్రాంగణంలో ఆదివారం మధుసూదనాచారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,వీ.శ్రీనివాస్ గౌడ్, జగదీష్ రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులతో కలిసి హాజరయ్యారు. మధుసూదనాచారికి ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెపాడ్ గ్రామంలో దసరా పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఊరేగింపులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు పాల్గొని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కలయ తిరుగుతూ గ్రామ సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని గ్రామస్థులు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా కోలాటం డప్పు చప్పులతో స్వాగతం పలికారు.ఆ తర్వాత గుర్జు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.గతంలో అదే జెండా కార్యక్రమంలో గ్రామ ప్రజలు మీరు ఎమ్మెల్యే గా గెలవాలని కోరగా...ఇప్పుడు ఎమ్మెల్యే గా గెలిచి జెండా పండుగ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# రక్షిత మంచి నీటికి దూరమైన ప్రజలు...

# నూతన ప్లాంట్ మూలన పడింది

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 13: కెటీఆర్ సహాయం వృదా చేసిన గత పాలకులు. ప్రజల ఆరోగ్యం కాపాడవలసిన నాయకుల నిర్లక్ష్యం తో ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బోప్పాపూర్ గ్రామ ప్రజలకు రక్షిత మంచినీరు అందకుండా పోయింది. కేటీఆర్ గ్రామప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు దాదాపు మూడు లక్షలు కేటాయించి అందించిన నూతన రక్షిత మంచినీటీ ప్లాంట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మూలన పడి వుంది. గ్రామ ప్రజలకు రక్షిత మంచి నీరు అందించాలని భావించి సహరించిన సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రి కేటీఆర్ ఆశయానికి తూట్లు పొడిచారు బో ప్పా పూర్ గత పాలకులు. గ్రామానికి చెందిన ఉల్లి శ్రీనివాస్ గౌడ్ తన తల్లి దండ్రుల పేరిట దానంగా ఇచ్చిన స్థలంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ను తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అప్పటి మంత్రి సుద్దాల దేవయ్య లక్ష రూపాయల నిధులను ఫ్రెండ్ యూత్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఫ్రెండ్స్ యూత్ క్లబ్ నిర్మించగా మిగిలిన స్థలంలో ప్రభుత్వ నిధులతో గది నిర్మాణం చేసి అప్పట్లో రక్షిత మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఆ ప్లాంట్ ప్రజలకు అవసరం అయినా మంచినీటి నీ అందించే సామర్థ్యం లేక చిన్నదిగా వుండటం తో పాటు రిపేర్ కు రావడంతో మండలంలోని పలు గ్రామాల్లో కేటీఆర్ సహకారంతో నూతనంగా రక్షిత మంచి నీటి ప్లాంట్ లు ఏర్పాటు అయ్యాయి. అందులో భాగంగా బోప్పాపూర్ గ్రామానికి స్టీల్ ట్యాంక్ తో పెద్ద దయిన రక్షిత మంచి నీటి ప్లాంట్ మంజూరు చేశారు. ఆ ప్లాంట్ ప్రజల కు ఆరోగ్యాన్ని అందించే మంచినీటి సరఫరా చేయడం మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. నూతన ప్లాంట్ ఏర్పాటు అయిన కొద్ది రోజులు గ్రామ పంచాయతీ ద్వారా మూడు రూపాయల కే గ్రామ ప్రజలకు 20 లీటర్ల మంచి నీరు అందించారు. అనంతరం గ్రామంలోని కొందరు వ్యక్తులకు అట్టి ప్లాంట్‌ను అప్పగించారు. గ్రామ పంచాయతీకి ఆ ప్లాంట్ నిర్వాహకులు ఏ మేరకు డబ్బులు చెల్లించారో తెలియదు కానీ 2 రూపాయలు పెంచిప్రజలకు 5 రూపాయలకు 20 లీటర్ల నీటిని విక్రయించారు. అదే ప్లాంట్ లో ఓ వ్యక్తి బెల్ట్ షాపు ఏర్పాటు చేసి మద్యం విక్రయించినా పట్టించున్న నాయకుడు లేక పోయాడు. అంతరం ఆ ప్లాంట్ కు నీటి సరఫరా చేసే పైప్ లైన్ తొలగి పోయిందని నీరు సరఫరా కావడం లేదన్న సాకుతో ప్లాంట్ ను మూసి వేశారు. అదే సమయంలో గ్రామంలోని గ్రామ పంచాయతీ నూతన కార్యాలయాన్ని 25 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులతో నిర్మించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా బోర్ వేయడంతో నీటి సౌకర్యం ఏర్పడింది. గ్రామ పంచాయతీ కార్యాలయానికి, రక్షిత మంచి నీటి ప్లాంట్ కు కొద్ది దూరమే వున్నందున గ్రామ పంచాయతీ కార్యాలయం లోని బోర్ వెల్ నుండిరక్షిత మంచి నీటి ప్లాంట్ కు పైప్ లైన్ వేసి నీటి సౌకర్యం కలిగించి రక్షిత మంచి నీటి ప్లాంట్ ను వినియోగం లోకి తీసుకు రావాలని కొందరు సూచించినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. రక్షిత మంచినీటి ప్లాంట్ ను వినియోగం లోకి తీసుకు రాలేదు.








ఇది ఇలా ఉంటే ఫెండ్స్ యూత్ క్లబ్ కు, వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలం దాత ఇవ్వగా ఫ్రెండ్ యూత్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు అయ్యాయని, అట్టి నిధులతో నిర్మితం అయిన భనంను ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు సొంత ఆస్తిగా చేసుకొని ఆటి భవనాన్ని హొటల్ కు అద్దెకు ఇచ్చారని, అందులో హొటల్ నిర్వహణతో పాటు కల్లు, మద్యం విక్రయాలు జరుగుతూ న్నాయని అట్టి భవనాన్ని గ్రామ పంచాయతీ స్వాదీనం చేసుకోవాలని, అందులో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, అది గ్రామ యువకులకు, నిరోద్యుగులకు జ్ఞానాన్ని పంచడంతో పాటు నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగ పడే బుక్స్ అందుబాటులో వుండాలని పేర్కొంటూ ఆంధ్ర ప్రభ లో వార్త ప్రచురితం అయింది. గ్రామానికి చెందిన యువకులకు ఉపయోగ పడేలా వుంటుందని తన భూమిని తల్లి దండ్రుల జ్ఞాపకార్థం దానంగా ఇచ్చానని, అట్టి స్థలంలో ఫ్రెండ్ యూత్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రభుత్వము లక్ష రూపాయలునిధులతో నిర్మించి ఇవ్వగా అట్టి యూత్ క్లబ్ భవనం గ్రామ యువకులకు ఉపయోగ పడటం లేదనీ, యూత్ క్లబ్ సభ్యులు హొటల్ కు అద్దెకు ఇచ్చి అందులో అసాంఘిక కార్యకలాపాలు జరిగేలా చేయడం తన ఆశయానికి విరుద్ధం అని స్థల దాత ఉల్లి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ భవనంలో ఎలాగయినా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని భావించిన నాయకులు కేటీఆర్ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మంజూరు చేసిన రక్షిత మంచి నీటి ప్లాంటు ను తొలగించారు. ఆ గదిలో అప్పటి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. గ్రంథాలయం ఏర్పాటు చేసి యువకులకు విజ్ఞానం పంచే ప్రయత్నం చేశామని జబ్బలు చరిచిన నేతలు గ్రామ ప్రజలందరి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేశామన్న విషయాన్ని మరిచి పోయారు. రక్షిత మంచినీటి ప్లాంటును మూలకు వేశారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ద్వారా 5 రూపాయలకు అందిన రక్షిత మంచినీటి కి ప్రజలను దూరం చేశారు నాయకులు. గ్రామంలో పుట్టుకొచ్చిన 4 మినరల్ వాటర్ ప్లాంట్ లలో 8 రూపాయలు వెచ్చించి ప్రజలు రక్షిత మంచినీటిని కొనుక్కొని వచ్చే పరిస్థితి కలిగింది. గత నెలలో జరిగిన వినాయక నవరాత్రుల సందర్భంగా హొటల్ ఖాళీ అయి నఫ్రెండ్స్ యూత్ క్లబ్ లో కేటీఆర్ మంజూరు చెదునరక్షిత మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేసి తక్కువ ధరలకు ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని, అధిక ధరలకు నీటి విక్రయాలు చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ లలో గ్రామ ప్రజలకు అందిస్తున్న నీటిని ఎంత వరకు సురక్షితమో నీటి నాణ్యతను సంబధిత అధికారులు తనిఖీ చేసి గ్రామ పంచాయతీ ద్వారా ప్రజలకు రక్షిత మంచి నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను, పంచాయతీ అధికారులను, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ బతుకమ్మ బహుమతులు, గెలుచు కున్న మహిళలకు బహుమతులు

కొండ యాకన్నగౌడ్
వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు,



తొర్రూర్ అక్టోబర్ 13 వాయిస్ టూడే: తొర్రూర్ మండల పరిధి లోని వెంకటాపురం గ్రామము లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీక గా సద్దుల బతుకమ్మ పండుగ ను పురస్కరించు కొని ఉత్తమ బతుకమ్మ బహుమతులు గెలుచు కున్న మహిళ ల కు కేతిరెడ్డి ఉప్పల్ రెడ్డి,రవీందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి దాత లు అందిస్తున్న సహకారం తో సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్నగౌడ్ ఆధ్వర్యం లో నలుగురి మహిళ ల కు నగదు బహుమతుల ను అంద జేశారు.ఈ సందర్భం గా కొండ యాకన్నగౌడ్ మాట్లాడుతూ.,ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామము లో సేవా ట్రస్ట్ ద్వారా బతుకమ్మ పోటీ లు నిర్వహించడం జరుగు తుందని మహిళ లు,యువతులు చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ పాడుతూ బతుకమ్మ ల చుట్టూ చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యం చేస్తూ సంబరాలు జరుపు కోవడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు.సేవా ట్రస్టుకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొన సాగాలని కోరు కుంటూ గ్రామ ప్రజల తరపున ట్రస్ట్ తరపున ధన్యవాదాలు తెలియ జేశారు.కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు వెంకటాపురం గ్రామ మహిళ లు, గ్రామ పెద్దలు యువకు లు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.





## రంగసాయిపేటలో ఘనంగా రావణవధ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 13: విజయదశమి( దసరా )సందర్భంగా శనివారం నాడు రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ వేడుకలలో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. అంతకుముందు దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశిష్ట అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి, ప్రత్యేక అతిథులుగా జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు లు పాల్గొని ప్రసంగించినారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణా సంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఉర్సు రంగా లీలా మైదానం తర్వాత రంగా సాయి పేట లో ఈ రావణ వధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ రావణవధ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి కొక్కొండ భాస్కర్ పరికిపండ్ల రాజేశ్వర్ మండల లక్ష్మయ్య బివి రామకృష్ణ ప్రసాద్ డాక్టర్ కోట శ్రీధర్ కుమార్ నాయిని అశోక్ డాక్టర్ పోతు దర్శనం డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్ పాకాల మనోహర్ బజ్జూరి వీరేశం భక్కి వంశీ కత్తెరపల్లి వేణు పస్తం బిక్షపతి పాకాల రాజేందర్ కంచ రమేష్ ఏలుగు అశోక్ పూసల కిరణ్ గుండు నవీన్ కుమార్ వంగరి శ్రీనివాస్ ఆడెపు రఘు దేవునురి వెంకటేశ్వర్లు కన్నబోయిన కుమార్ అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ టెక్నిషియన్ అనుమానస్పద మృతి

**మృతుని ప్యాంట్ జేబులో గంజాయి లభ్యం!**

**స్వాదీనం చేసుకున్న పోలీసులు**



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 13: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆశ్వీణీ హాస్పిటల్ లో డయాలసిస్ టెక్నిషియన్ గా పనిచేస్తున్న కొప్పూరి మాధవ్ శనివారం రాత్రి అనుమాన స్పదంగా మృతి చెందారు. ఆశ్వీణీ హాస్పిటల్ లో డయాలసిస్ టెక్నిషియన్ గా గత కొంత కాలంగా పని చేస్తున్న కొప్పూరి మాధవ్ ఆశ్వీణీ హాస్పిటల్ లో ఎఎన్ఎం గా పని చేస్తున్న ఓ అమ్మాయి తో ప్రేమలో పడ్డాడట ఈ విషయం తెలుసుకున్న ఆశ్వీణీ హాస్పిటల్ యాజమాన్యం ఆయనతో ప్రేమ లో పడిన అమ్మాయి ని విధులనుంచి తొలగించి వేసినట్లు సమాచారం ప్రేమ లో పడిన అమ్మాయి ని విధుల నుంచి తొలగించి తనకు దూరం చేశారనే మనస్థాపంతో మాధవ్ ఆత్మహత్య చేసుకున్నట్లు పలువురు అనుమానిస్తున్నారు. మాధవ్ నాగార్జునసాగర్ కు చెందిన వాడు గా అనుమాన స్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ప్యాంటు జేబులో గంజాయి లభించినట్లు దానిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో పోలీసులు పోస్టుమార్టం చేయించి అతని మృతదేహాన్ని బంధుమిత్రులకు అప్పగించారు.



## ఘనంగా దుర్గ అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర

**శోభ యాత్రలో పాల్గొన్న రూరల్ సిఐ శ్రీనివాస్**

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ రూరల్ అక్టోబర్ 13: వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా మంటపం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు అందుకున్నారు ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక వాహనం పై అమ్మవారి విగ్రహం ఉంచి శోభాయాత్రగా గ్రామ ప్రధాన వీధుల గుండా మంగళ వాద్యాల నడుమ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఇట్టి శోభ యాత్రలో వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్ ఐ మారుతి లు అమ్మవారిని దర్శించుకొన్నారు. శోభ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండ నిమజ్జన కార్యక్రమం చేయాలని సిఐ శ్రీనివాస్ తెలిపారు. శోభ యాత్రలో భవాని దీక్షపరులు , భజనలు చేస్తూ అమ్మవారి కీర్తనలతో శోభాయాత్రను కొనసాగించారు. శోభాయాత్రలో జయ జయ ద్వానాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి. భక్తులు విశేష సంఖ్యలో శోభాయాత్రను తిలకించి నేత్రనంద భరితులయ్యారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుండెనొప్పితో హఠన్మరణం చెందిన పషియొద్దీన్

**కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి**

వాయిస్ టుడే ప్రతినిధి ఇల్లంతకుంట అక్టోబర్ 13 : ఇల్లంతకుంట గ్రామంలో ముస్లిం మహమ్మద్ పషియోద్దీన్ హర్ట్ అటాక్ తో ఆకస్మాత్తుగా మరణించాగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియల్లో పాలుగొని 5000 ఐదు వెల రూపాయలు ఆర్థిక సహాయం %దీ= ఖీూఖచీఖ×ూచీ% ద్వారా అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడతూ... ఇల్లంతకుంట మండలంలోని మంచి మనసున్న మహానుభావులు పషియొద్దీన్ గారి మరణం బాధాకరం, తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చేకూరాలని వేడుకుంటున్నామన్నారు, అంత్యక్రియ సేవాలో ముస్లిం పెద్దలతో పాటు బండారి రాజు, మామిడి, హరీష్, మహేందర్, పర్శరాములు, బాను, శ్రీనివాస్, యువకులు, గ్రామ ప్రజలు పాలుగోన్నారు

## కన్నుల పండుగగా భద్రకాళి తెప్పోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 13 : దేవీశరన్నవరాత్రి మహొూత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకులు నిర్వహించిన తెప్పోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద లతో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళి ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ సందర్భం గా అమ్మవారికి సాయంత్రం భద్రకాళి చెరువులో అర్చకులచే చక్రస్నాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రి బద్రేశ్వరులను హంస వాహనంపై ఊరేగించారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపై తెప్పోత్సవం (జల క్రీడోత్సవం) కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు



వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 14 అక్టోబరు 2024

# ఉర్సు రంగాలీలా మైదానంలో అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

### రంగలీల మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమ దహనం

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 13: వరంగల్ నగరంలోని ఉర్సు రంగాలీలా మైదానంలో శనివారం సాయంత్రం నిర్వహించిన దసరా పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్, రాష్ట్ర స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కలెక్టర్ సత్య శారద, సిపి అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే లతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి , రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు.



దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, కార్యదర్శి మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 70 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ఆ ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరిమాబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్టించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం షమీ పూజ, పాలపిట్ట దర్శనకార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు.

చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి

దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. నగరంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రంగలీల మైదానం ఎదురుగా ఉన్న భూమిలో దసరా ఉత్సవాలకు అవసరమైన సౌకర్యాల కొరకు వినియోగించుకోవడం జరుగుతుందని, ఇతరులు కొనుగోలు చేసినందున ఎలాంటి నిర్మాణ అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలి ఉపసభాపతి ప్రకాష్ మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుండి రంగాలీల మైదానంలో దసరా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వరంగల్ లో ఒకేచోట రంగాలీల మైదానంలోనే పెద్ద ఎత్తున దసరా ఉత్సవాలు జరిగేలా చూడాలన్నారు. నగరంలోని అన్ని దేవాలయాలు అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక శోభ తీసుకువచ్చేలా టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలని కోరారు.

స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు మనల్ని ఆనందం, ఉత్సాహాన్నిస్తుందన్నారు. పర్యావరణ ప్రమాదాలతో సహా అన్ని చెడులపై పోరాడటానికి ఆరోగ్యకరమైన దేశాన్ని స్థాపించడానికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మైసూర్ తర్వాత అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు రంగలిల మైదానంలో జరుగుతాయన్నారు. జి డబ్ల్యు ఎంసీ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంపై అధికారులు, సిబ్బందిని మేయర్ అభినందించారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించి ఉన్నారని , దీంతోపాటు వరంగల్ తూర్పు శాసనసభ్యులు దేవదాయ శాఖ మంత్రిగా ఉన్నందున రంగాలీల మైదానాన్ని కేవలం దసరా ఉత్సవాలకే కాకుండా మల్టీపర్పస్ గా వినియోగించుకునేలా అభివృద్ధి పరచాలని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, వరంగల్ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఉత్సవాలకు వచ్చిన అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ అనంతరం మంత్రి నగర మేయర్ తో కలసి కాశీబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, రంగసాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ మరుపల్లా రవి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యు ఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో రావణ వధ



భీమదేవరపల్లి వాయిస్ టుడే అక్టోబర్ 13: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో రావణ వధ గత పది సంవత్సరాలుగా ముల్కనూర్లో నిర్వహించడం జరుగుతుంది. ఈవిజయదశమి పురస్కరించుకొని వ్యాయామశాల 1990 అప్పటి హై స్కూల్ పిటి బషీరుద్దీన్ గుడికందుల రాజయ్య అధ్యక్షతన స్థాపించారు అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరినో పోలీసు ఉద్యోగాల్లో కానిస్టేబుల్ నుండి ఎస్సై సీఐలుగా తీర్చిదిద్దింది తరాలు మారినా వ్యాయామశాల వైభవం అలాగే కొనసాగిస్తూ ఈసారి వ్యాయామశాల నూతన అధ్యక్షులు గడ్డం రాహుల్ ఆధ్వర్యంలో రావణ వద ప్రోగ్రాంను నిర్వహించారు ముందుగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబా , మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు శ్రీ హనుమాన్ వ్యాయామశాల సీనియర్ సభ్యులు అయినటువంటి హెడ్ కానిస్టేబుల్ బత్తిని యుగంధర్ గారిచే రావణ వధ విగ్రహానికి నిప్పంటించారు దీనిలో భాగంగా ముల్కనూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు సీనియర్ అధ్యక్షులు గుడికందుల రాజయ్య బత్తినిరాంబాబు కూకట్ల సమ్మయ్య గొల్లపల్లి వెంకటేశ్వర్లు బైరి సదానందం మాచర్ల కుమార్ స్వామి ఇప్పుడున్న సభ్యులు త్రిజ్ఞానేష్ శివమణి అక్షిత్ శివరామకృష్ణ అఖిల్ అభినయ్ దితరులు పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

### నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వినయ్‌ని అభినందించిన ఇన్స్పెక్టర్ రవి

జమ్మికుంట అక్టోబర్ 13 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు కు చెందిన ఆకునూరు స్వరూప - రాజుల మొదటి కుమారుడు ఆకునూరు వినయ్ ఒకటి కాదు రెండు కాదు, ఒక సంవత్సర కాలంలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వంగా పిలిచి శాలువతో సత్కరించి పూల బొకేతో అభినందించారు ఇన్స్పెక్టర్ వరగంటి రవి. 2023 సం. లో కేంద్రీయ విద్యాలయంలో టి జి టి (పి & హెచ్. ఈ), 2024 ఫిబ్రవరి లో గురుకులం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ( పి. డి),ఇటీవల వెలువడిన డి ఎస్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి ) కరీంనగర్ జిల్లా మొదటి విజేత, డి. ఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) సాధించడం గర్వ కారణమని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని నిరూపించిన వినయ్ యువతకు ఆదర్శమని అన్నారు.

వినయ్‌ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా కావాలని కోరారు. యువత దేశానికి వెన్నుముక లాంటిదని యువతీ యువకులందరూ ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసే విధంగా సన్మార్గంలో నడవాలని కోరారు. కొందరు యువతీ యువకులు వ్యసనాలకు , కోరికలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు తమ ఎమోషన్స్ ను కంట్రోల్ చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. వినయ్ చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో యూనివర్సిటీలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులు అంబాల ప్రభాకర్, దొడ్డ కుమారస్వామి, శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి బిడ్డలకు ఎంబిబిఎస్‌లో సీటు.. సన్మానించిన అనపురం రమేశ్ గౌడ్

సైదాపూర్ (వాయిస్ టుడే )డాక్టర్ పీవీ రంగారావు గురుకుల పాఠశాల వంగర లో చదువుకున్న బీమదేవరపల్లి మండలం కొప్పుర్ గ్రామ గుడికందుల రజిత తిరుపతి ల కూతురు గుడికందుల మేఘనకు ఆదిలాబాద్ జిల్లా లో ప్రభుత్వ ఎంబిబిఎస్ మెడికల్ వచ్చింది,సైదాపూర్ మండలం రాయికల్ తండ గ్రామానికి చెందిన బానోతు రమేశ్,మమతల రెండవ కూతురు బానోతు శృతిక కు కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది.ఈ సందర్భంగా డాక్టర్ పీవీ రంగారావు గురుకుల బాలికల పాఠశాల మాజీ చైర్మన్ అనపురం రమేశ్ గౌడ్ గుడికందుల మేఘన, బానోతు శృతికలను ఆదివారం శాలువాలతో సన్మానించి స్వీటు తినిపించారు.అనపురం రమేశ్ గౌడ్ మాట్లాడుతూ...పేదింటి బిడ్డలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం ఆనందంగా ఉందని,వారి తల్లిదండ్రుల శ్రమకు తగ్గ ఫలితం చూపించారని భవిష్యత్తులో వైద్య విద్యలో పిజి లు చేసి పేద కుటుంబాలకు ఆరోగ్య విషయాల్లో సహాయపడాలని సలహాలు సూచనలు చేసి మేఘన,శృతిక లతో పాటు వారి తల్లిదండ్రులకు,వారికి విద్యనందించిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ గాంధీనగర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అనపురం శ్రీనివాస్ గౌడ్,బానోతు రమేశ్, గుడికందుల తిరుపతి, అనపురం సుజాతలు ఉన్నారు.

## జర్నలిస్టు యూసుఫ్‌పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

వేములవాడ, అక్టోబర్ 13 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు యూసఫ్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీస్ స్టేషన్లో పోలీసులు పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె. బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుక రవి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. యూసుఫ్ పై కక్షపూరితంగానే కేసు నమోదు చేసినట్లు తెలిసిందన్నారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం తగదన్నారు. యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గౌడబిడ్డని సన్మానించిన హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్

### కష్ట పడి కాదు ఇష్టపడి చదవాలి ప్రభుత్వ ఉద్యోగి - అల్లాడి పూర్ణ చందర్ రావు గౌడ్



ముదిగొండ మండలం అక్టోబర్ 13 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన అల్లాడి కృష్ణ గౌడ్ - ఇందిరమ్మ దంపతుల కుమారుడు అల్లాడి పూర్ణ చందర్ రావు ఇటీవల విడుదలైన డిఎస్సీ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సభలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయుడిగా నియామక పత్రం అందుకున్నారు..ఈ సందర్భంగా న్యూ లక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులలో సభ్యుడిగా ఉంటూ ఫౌండేషన్ కు సహాయ సహకారాలు అందిస్తూ నేడు ప్రభుత్వ ఉద్యోగం సాదించినందున హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు అందరూ కలిసి అల్లాడి పూర్ణ చందర్ రావు స్వగృహంలో స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ లు లేక ఒక నిరుద్యోగిగా దొరికిన పని చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురౌతు ఎన్నో అవమానాలను ఎదుర్కొని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీఎం రేవంత్ రెడ్డి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 60 రోజుల్లోనే నియామక పత్రాలు అందజేసి చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖింప చేసిన ఘనత ఇది అని అన్నారు.. అలాగే తన తండ్రి కుల వృత్తి కల్లు గీస్తూ అమ్మ నాన్న పడిన కష్టాన్ని ప్రతి క్షణం గుర్తు చేసుకుని టీచర్ ఉద్యోగం మీద ఇష్టంతో చదివానని ఎవరు అయినా కానీ కష్టపడి కాదు చదువు మీద ఇష్టంతో చదవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జనాబ్ మహమ్మద్ సల్లల్లాహు సల్లం నదికి సంబంధించిన పరీక్షలలో 300 మంది విద్యార్థులకు బహుమతుల ప్రధానం

జమ్మికుంట అక్టోబర్ 13 (వాయిస్ టుడే): ఆదివారం రోజు జమ్మికుంట పట్టణంలో సువర్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన హుజూరాబాద్ జమ్మికుంట జమాతే ఉలేమ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా హుజరాబాద్ జమ్మికుంట జమాతే ఉలేమా సంఘ అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బేగ్ జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనాబ్ మహమ్మద్ యూనుస్,జనాబ్ గయాసమునుద్దీన్, జనాబ్ మొహమ్మద్ సిద్ధిక్ హుసేని, హుజరాబాద్ జామే మజీద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఖురేషి మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ జాకీర్ మహమ్మద్ ఫసి మొహమ్మద్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జనాబ్ మహమ్మద్ సల్లల్లాహు సల్లం నదికి సంబంధించిన పరీక్షలలో 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పరీక్షలలో మంచిగా రాసి సమాధానాలు ఇచ్చిన వారికి బహుమతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ముస్లిం మహిళలు దాదాపు 300 మంది ఈ యొక్క జల్సా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న అందరికీ భోజనముతో పాటు గెలిచిన విద్యార్థి విద్యార్థినీలకు బహుమతులు పంపిణీ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా ఈ యొక్క జల్సా కార్యక్రమంలో జనాబ్ సల్లల్లాహు అలై సల్లం అయినా పుట్టినప్పటి నుండి మరణించే వరకు ఎలాంటి మంచి కార్యక్రమంలో ఈ సమాజంలో ప్రజల కొరకు చేశారు. ఆ యొక్క మంచి కార్యక్రమంల ।



గురించి మరియు ప్రతి ముస్లిం సోదరుడు ఐదు పూటల నమాజు తప్పకుండా చదవాలి ప్రతి ముస్లిం సోదరుడు ప్రతి ఒక్కరు ఖురాన్ షరీఫ్ ను తప్పకుండా రోజువారి చదవాలి ఇతర వ్యక్తులతో ఎంత మంచిగా కలిసి మెలిసి అన్న తమ్ముల్లాగా ఉండాలి ప్రతి ఒక్కరు అందరము కలిసిమెలిసి ఉంటూ ఒకరి ఆపదలో ఇంకొకరు సహాయం చేయాలి. అలా కలిసి ఉంటే అల్లా తాళ కూడా సంతోషపడతాడు ఎవరైనా పేదరికంతో తినడానికి తిండి లేక కట్టుకోవడానికి బట్టలేక అలా జీవిస్తున్న వారికి మనము కూడా తోటి సహాయం చేసి అలాంటి వ్యక్తులను ఆదుకున్నప్పుడే అల్లా తల సంతోష పడతాడు. ప్రపంచంలో అందరమూ అన్ని కులాలు మతాలు అందరూ ఒకరే కనుక ఎవరిని బాధ పెట్టకూడదు ఎవరైనా ఇబ్బందిలో ఉన్నట్టయితే అతనికి మనము తగిన సహాయం చేసి అలాంటి వ్యక్తిని ఆదుకున్నప్పుడే భగవంతుడు కూడా సంతోషపడతాడు. పతి ముస్లిం సోదరుడు రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండాలి ప్రతిరోజు ఐదు పూటలా నమాజు చదవాలి ఎల్లప్పుడు అల్లాను ప్రార్థన చేయాలి ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ మజీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచంలో మనమందరం కలిసి మెలిసి ఉండాలి ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలి ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఏర్పడినట్లైతే అలాంటి వ్యక్తిని మనం ఆదుకున్నప్పుడు భగవంతుడు కూడా సంతోషపడతాడు మనకు ఏదైనా ఇబ్బంది ఏర్పడినప్పుడు వేరే వ్యక్తి ద్వారా మనకు భగవంతుడు సహాయం చేయిస్తాడు కనుక మనమందరం ప్రపంచంలో కలిసి మెలిసి ఉండాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అందరికీ పిలుపు ఇచ్చారు బహుమతులు గెల్చుకున్న విద్యార్థి విద్యార్థినులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ జాకీర్ మాట్లాడుతూ జమ్మికుంటలో జమాతే ఉలేమా కార్యక్రమం పెట్టటం ఇంత మంచి భారీ ఎత్తున ప్రజలు రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని జమాతే ఉలేమా సంఘం నాయకులకు అయిన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా 253 గ్రామ పంచాయతీల పరిధిలో పల్లె పండుగ

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**నేటి నుంచి నుంచి 20 వరకూ షెడ్యూలు ఖరారు..**

**ప్రజా ప్రతినిధులు సమక్షంలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకి శ్రీకారం..**

**జిల్లా వ్యాప్తంగా 938 పనులు కోసం 8315 లక్షల వ్యయం..**

**నిడదవోలు మండలం సింగవరంలో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు..**

రాజమహేంద్రవరం, అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని 253 గ్రామ పంచాయతీ లలో 938 పనులను 8315 .19 లక్షల అంచనాతో ఉపాధి హామీ పథకం పనులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 14 నుంచి 20 వ తేదీ వరకు ఏడు నియోజక వర్గాలలో స్థానిక శాసన సభ్యులు ఆధ్వర్యంలో వారోత్సవాలు కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నట్లు ఆమె తెలిపారు.నిడదవోలు మండలం సింగవరం గ్రామంలో 30 లక్షలు 98 వేల తో చేపట్టనున్న ఆరు సి సి రహదారి పనులకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేస్తారన్నారు. వారోత్సవాలలో నియోజక వర్గాలు వారీగా ఆయా ప్రజా ప్రతినిధులు సమక్షంలో శంఖుస్థాపన ద్వారా పలు పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.





## నూతన పద్మశాలి ఉద్యోగులకు సన్మానం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల వెలువడిన ఉపాధ్యాయ నియామక ఫలితాలలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన ఉడుత రమేష్, హరికృష్ణ ఫిజిక్స్, సింగని నరేష్ గణితం, సిరిపురం ధనలక్ష్మి హిందీ, సామల్ల రాజ్ కిరణ్ సోషల్. లకు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసారు. ఇట్టి సందర్భంగా పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, మాట్లాడుతు పద్మశాలి కుల బాంధవులతోపాటు యువతరం వీరిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాల అవరోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాములు సత్యనారాయణ, సిరిపురం రఘు, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్ ప్రధానకార్యదర్శి ఆదేపు రాజీవ్, ఉపాధ్యక్షులు ఎలిగ్టెటి సత్యనారాయణ, సింగని సతీష్, పోపా అధ్యక్షులు ఎలిగ్టెటి రాజకిశోర్ ప్రధానకార్యదర్శి గుట్ట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీపతి రాఘవులు, సింగని రామదాస్ మరియు అష్టమ పెద్దలు మరియు కులబాంధవులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఖమ్మం జిల్లా ఛైర్మన్‌గా నాసరయ్య



ముదిగొండ మండలం అక్టోబర్ 13 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని సువర్ణపురం గ్రామానికి చెందిన పసుపులేటి నాసరయ్యను ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా చైర్మన్ అధ్యక్షుడు గా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ సందర్భంగా ముదిగొండ మండలంలోని నాయకులు,ప్రజలు, పలువురు ఉద్యమ కారుల మండల అధ్యక్షులు గాలి రాము తదితరులు పసుపులేటి నాసరయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీ నాయకులు మనోహర్ చికిత్స కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎం ఎల్ ఏ ఎంఎస్ రాజు



అనంత పురం అక్టోబరు 13 వాయిస్ టుడే : తెలుగుదేశం పార్టీ మడకశిర పట్టణ అధ్యక్షుడు మనోహర్ కు శుక్రవారం నాడు గుండెపోటు రావడంతో అనంతపురంలోని ప్రైవేట్ వైద్యశాల నందు చికిత్స కోసం చేర్పించడం జరిగింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి చికిత్స అందించడం జరుగుతూంది. ఈ సందర్భంగా అతని వైద్య ఖర్చుల నిమిత్తం మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు 3 లక్షల రూపాయలు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి 2 లక్షల రూపాయల చొప్పున మొత్తం 5 లక్షల రూపాయలను చికిత్స కోసం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇవ్వడం జరిగింది.

## నోరు తెరిచిన మ్యాన్ హెూల్.. పట్టించుకోని అధికారులు





రామకృష్ణాపూర్ అక్టోబర్ 13 ( వాయిస్ టుడే ): రామకృష్ణాపూర్ పట్టణంలోని అంగడి బజార్ ఆదివారము వారంతపు సంతలో తెరిచి ఉన్న మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా మారింది. ఆదివారం వారాంతపు సంత కావడంతో రద్దీగా ఉంటుంది. పట్టణంలోని ప్రజలు కూరగాయలు ఇతర నిత్యవసర వస్తువుల కొనుగోలు కోసం ప్రతి ఆదివారం జరిగే సంతకు వందల సంఖ్యలో పట్టణ ప్రజలు వస్తూ ఉంటారు. రద్దీగా ఉండే ప్రాంతంలో వాటర్ ట్యాంక్ కి కూత వేటు దూరంలోనే మ్యాన్ హెూల్ మూత వేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. మ్యాన్ హెూల్ తెరిచి ఉండడంతో ప్రజలు పెద్దఎత్తున అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలా రద్దీగా ఉండే ప్రాంతంలో మ్యాన్ హెూల్ తెరిచి ఉండడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పై పట్టణ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంతకు వచ్చే ప్రజలు పొరపాటున అందులో కాలు జారి పడితే ఇగ దెబ్బకు కైలాసమే అంటున్నారు. ఇంకా ఎక్కువగా మూగ జీవాలు ఇక్కడ సంచరిస్తూ ఉంటాయి. సంతలో వారం వారం వసూళ్ల పర్వం నడుస్తున్నా జాగ్రత్త విషయంలొ వారు కూడా విఫలం అయ్యారనే తెలుస్తుంది. ఈ విషయమై సంత నిర్వాహకులు, సింగరేణి సివిల్ అధికారులు వెంటనే స్పందించి పెను ప్రమాదం సంభవించే లోపే తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యాదాద్రి లక్ష్మీ నృసింహా స్వామికి భక్తులు వెండి కలుషాలు విరాళం



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి భక్తులు వెండి కలుషాలు విరాళం.. మల్లెల నర్సింగ్ రావు రేణుక. నాచారం వాస్తవ్యులు ఐదు వెండి కలశములు ఆలయ ఈఓ భాస్కర రావు ద్వారా ఆలయమునకు అందజేశారు. గోపురమునకు బంగారు తాపడము నిమిత్తం ఎం. నవీన్ కుమార్ రూ.77,985.00 చెక్కు రూపేణ డోనార్ సెల్ నకు అందజేశారు.



## రుద్రారంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 13: నవాబుపేట్ మండలం పరిధిలో రుద్రారం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాత గుల్ల వెంకటేష్, దేవి నవరాత్రులు పురస్కరించుకొన గ్రామస్తులు గ్రామస్తులు గొల్ల వెంకటేశ్ ను శాలువాతో సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్ రెడ్డి, నరేష్ గౌడ్, శరత్ కాంత్ రెడ్డి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.ర



## మద్యం షాపుల లాటరీ కోసం చలసాని గార్డెన్స్‌లో ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, జేసి**

ఏలూరు, అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు జిల్లా లో మద్యం షాపుల కేటాయింపు కోసం లాటరీ కార్యక్రమానికి చలసాని గార్డెన్ లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆదివారం ఎక్సైజ్ శాఖ మరియు పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహించే ప్రాంతాన్ని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చలసాని గార్డెన్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ దారి మళ్లింపు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పార్కింగ్ ప్లేస్, అలాగే వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడకక్కడ పోలీస్ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇద్దరు డిఎస్పీలు ఐదుగురు సిఐలు 16 మంది ఎస్ఐలు ఏఎస్ఐ స్థాయి నుండి హెూం గార్డు స్థాయి వరకు 88 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పదిమంది మొత్తం 119 మంది సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ట్రాఫిక్ దారి మళ్లింపును ఉదయం 6 గంటల నుండి కార్యక్రమం ముగిసే వరకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో భారీ వర్షసూచన

**చెరువులు, చెక్ డ్యాముల వద్ద లీకేజీ ఉంటే మరమ్మతులు చేపట్టండి**

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు ఆదేశాలు**



అనంత పురం అక్టోబర్ 23 వాయిస్ టుడే: జిల్లాలో ఈనెల 14 నుండి 16 వరకు భారీ వర్షాల సూచన నేపథ్యంలో గ్రామాల్లోని చెరువులు, చెక్ డ్యాం, లు పంట కాలువల్లో గండ్లు, లీకేజీ లు గురించి సంబంధించిన అధికారులు పరిశీలించి, మరమ్మతులు చేపట్టాలని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు. నీరు పారే కాలువల్లో అడ్డుగా ఉన్న రాళ్లు, వ్యర్థాలు తొలగించాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే నియోజవర్గ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజవర్గంలోని చెరువుల్లో కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలన్నారు. అలాగే డ్యాముల వద్ద ఉన్న గేట్లను పరిశీలించి వాటిని మరమ్మతు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు.

## అనంత జిల్లాలో రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతి వేడుకలు

**17న అనంతలో వాల్మీకి జయంతి**

**విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ**



అనంత పురం అక్టోబర్ 13 వాయిస్ టుడే : అనంతపూర్ జిల్లాలో ఈనెల 17 తేదీన రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంతిని నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారని ఇది హర్షించదగ్గ విషయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ గత 40 సంవత్సరాల నుంచి బీసీలకు పెద్ద పీట వేసిందని బీసీల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యువగలం పాదయాత్రలో ఇచ్చిన మరో హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈనెల 17న అన్ని జిల్లా కేంద్రాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరపడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో బీసీల జనాభా అధికంగా ఉందని బీసీలకు టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.



## 2001-02 ఎస్ ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల... ఆర్థిక సహాయం

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాల 2001-02 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యారిని చిక్కిల్ల అనిత భర్త అంజనేయులు గత కొద్దిరోజుల క్రితం చనిపోయారు. అట్టి విషయం తెలుసుకున్న అనిత చిన్ననాటి మిత్రబృందం అనిత వాళ్ళ స్వగ్రామం సల్వాపూర్ కు వెళ్లి ఆమెకు ధైర్యం చెప్పి వారికి తోచిన సహాయంగా తోటి మిత్రుల ద్వారా జమచేసిన మొత్తం 31 వెయ్యి రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల నరేష్ కుమార్ బోగ రమేష్ హేమలత విజయలక్ష్మి స్వప్న శివగీత మరియు తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు సంఘం నేతకు మాతృ వియోగం

**నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కళ్ళోజి శ్రీనివాస్ తల్లి కళ్ళోజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంకు కుటుంబ సభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గేద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, తరాల రాజు, యల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## దుర్గా మాత వేడుకల్లో చిన్నారి మృతి



వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్/కోహెడ) అక్టోబర్13:సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం (జె )గ్రామం లో పండుగ పూట విషాదం నెలకొన్నది. శనివారం రాత్రి గ్రామం లోని దుర్గా మాత మండపం వద్ద డీజే ఏర్పాటు చేశారు అనుకోకుండా డీజే కు ఏర్పాటు చేసిన కరెంట్ వైర్ తగిలి చిన్నారి కీర్తన(7) అక్కిడి కక్కడే మృతి చెందడం తో గ్రామం లో విషాదం నెలకొన్నది.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 14 అక్టోబరు 2024

## నేడు హుస్నాబాద్‌లో విద్యుత్ అంతరాయము

వాయిస్ టుడే(ప్రతినిధి హుస్నాబాద్/కోహెడ )అక్టోబర్ 13:సోమవారం నాడు హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ఎలక్ట్రికల్ లైన్ షిఫ్టింగ్ పోల్ ఎరెక్షన్ కొరకు కరెంట్ సప్లై నిలిపి వేయబడును. దీని వలన కింది పరిధిలో గల వినియోగదారులకు విద్యుత్ సప్లై లో అంతరాయము కలుగును. ఉదయం 10:00 నుండి 6:00 గంటల వరకు (అంచనా) బస్ స్టాండ్ ఏరియా, భారత్ పబ్లిక్ స్కూల్, కోర్టు, మ్మేది భవి వీధి , మంటెసోరి స్కూల్ , ఎయిర్టెల్ టవర్ ఏరియా ఇంకా హన్మకొండ రోడ్డు.

ఉదయం 10:00 గంటల నుండి 4:00 గంటల వరకు (అంచనా) గణేష్ నగర్, సిద్దిపేట రోడ్డులో . ఉదయ 12:00 గంటల నుండి 2:00 గంటల వరకు (అంచనా) పట్టణం పలు ప్రాంతాలలో మెయింటైనెన్స్ కొరకు సప్లై లో అంతరాయం కలుగునని కావున అందరు గమనించి ప్రజలు సహకరించగలరని విద్యుత్ అధికారులు తెలిపారు.







## ఘనంగా దసరా పండుగ

వాయిస్ టుడే అక్టోబర్ 13( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ జగదేవపూర్ మండలంలో మండలం లోని పలుగు గడ్డ గ్రామం లో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికొకరు జమ్మి పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.దసరా రోజున పాలపిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకును బంగారంలా పరస్పరం పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం ఎంతో గొప్ప సంప్రదాయంగా నిర్వహించుకున్నారు.

# పాములపర్తి గ్రామంలో ఘనంగా దుర్గామాత నిమజ్జనం

### అంగరంగ వైభవంగా బోనాలు,పోతరాజుల ఆటలు

### అమ్మవారి వేలంపాటలో చీర 50,000 రూపాయలు పలికింది

వాయిస్ టుడే అక్టోబర్ 13( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరావలి మాత ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి ఆదివారం రోజున నిమర్జన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శరావలి మాత ఉత్సవ సేవా సమితి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా నవరాత్రులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించామని 9 రాత్రులు ముగించుకొని ఆదివారం రోజున అమ్మవారిని నిమర్జనం చేస్తున్నామని తెలిపారు. అమ్మవారి చీర వేలంపాటలో 50 వేల రూపాయలకు జుట్టు సుధాకర్ దంపతులు కైవసం చేసుకున్నారు.అదేవిధంగా అమ్మవారి టోకెన్ చీర 181 మందిలో ఎడెల్లి విష్ణు లక్కీ డ్రాలో అమ్మవారి చీర కైవసం చేసుకున్నారు.అధిక సంఖ్యలో మహిళలు దాండియా ఆడుతూ చిన్నారులు,డిజె స్టెప్పులతో అలరిస్తూ అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో శరావలి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీరామ్ యూత్ అమ్మవారు నిమజ్జన ఊరేగింపు..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీరామ్ యూత్ శరన్నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.అమ్మవారి చీరలు వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాడారు..అనంతరం యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ పలు కాలనీలలో అమ్మవారి ఊరేగింపు బ్యాండు డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.అమ్మవారికి ప్రత్యేక హారతి ఇచ్చి చెరువులో నిమజ్జనం చేశారు.

## శ్రీ మాత్రేనమః అమ్మా భవాని మాత చల్లగా చూడు మాతల్లి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లి లో ఫ్రేండ్స్ రాజీవ్ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జరుగుతున్న అమ్మ వారి శోభా యాత్ర. అమ్మ.... అందరినీ చల్లగా చూడు తల్లి అంటు భక్తులంతా నిమజ్జనం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గుండ్ల పల్లి నరసింహ గౌడ్ ఎరుకల హెమెందర్ గౌడ్, శ్రీ రామ్ మూర్తి మరగోని, బంధారపు భిక్ష పతి గ్రామ పెద్దలు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.



## చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

### రాంలీలా మైదానంలో ఘనంగా రావణ దహనం.

### పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నేతలు



మక్తల్ అక్టోబర్ 13 వాయిస్ టుడే ప్రతినిధి: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా దసరా పండుగను జరుపుకుంటారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని రాంలీలా మైదానంలో రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మైదానం ఆవరణలోని శమీ చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయం, నల్లజానమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర ఆలయంలో కల్యాణోత్సవం, రథోత్సవం చేపట్టగా... వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో శమీ పూజ సందర్భంగా రథోత్సవం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,వబిజెపి నాయకులు బి కొండయ్య, నేతలు బాలకృష్ణారెడ్డి , లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, రాజశేఖర్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, బలరాంరెడ్డి తన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి సన్న బియ్యం అందజేత

### గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లేష్

వాయిస్ టుడే అక్టోబర్ 13 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ జగదేవపూర్ మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన గర్జగుంట పరమేశ్వర్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లేష్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమేశ్వర్ మృతి చాలా బాధాకరం అని చెప్పారు.గ్రామంలో ప్రతి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెండవ పెద్ద మనిషి లింగాల రామచంద్రం.గ్రామ యువకులు పెద్దలు ఇస్తారి,పెద్దులు,ఐలయ్య,కిష్టయ్య, కనకయ్య, రాజు కుమార్, కనకయ్య, సుధాకర్, వెంకటేష్, రామచంద్రం, కరుణాకర్, గణేష్, ప్రశాంత్,కృష్ణ,కనకయ్య, ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.



## పది విద్యార్థులకు వెండి బహూకరించిన బీకేఆర్

### 10/10 సాధించినవారికి 100 గ్రాముల వెండి అందజేత

మక్తల్ అక్టోబర్ 13 వాయిస్ టుడే ప్రతినిధి: బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలక్రిష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మన మక్తల్ నియోజకవర్గం పరిధిలో 10వ తరగతి ఎగ్జామ్స్ లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు 100 గ్రాముల వెండి అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థులను పిలిపించి నేరడ్ గోమ్ స్వామి పంచమ సిద్ధలింగ స్వామి, ఎమ్మెల్యే తనయుడు వాకిటి అచ్యుత్ రామ్ సమక్షంలో వెండిని ఆందించారు. ఈ సందర్భంగా బీకేఆర్ మాట్లాడుతూ... విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటామని , కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, కావలి తాయప్ప, కేశవరెడ్డి, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

